కాలి,కోయిలాలు,గోదావరి ఆనాం పచ్చని తన్నం. పరువు లెరుగని ఆ అమ్మాయి దుకాన్ని ఒక అబ్బాయి చేయి జాడగానే తెలియని పులకరింత ... పరవశం. ఆ అందం ప్రకృతిలో కలసి ఆడింది... పాడింది... పెద్దలు, పిల్లలు ఆనందంతో పుప్పొంగిపోయేలా పెళ్ళిజరిగింది.కాని...ఆ అబ్బాయి డాక్టరు - తొలిరోజు గడపకముందే ... పచ్చనిపొలాలే అరకముందే...ఒక ప్రాణం కాపాడబోయి గోదావరిలో కలసిపోయాడు. ఆ పూరిలో అందరికీ ఆ వంతా పిడుగుపాటైంది. ఆ సమయం వట్టలేక ప్రకృతి కన్నీళ్ళపెట్టాడు. కంట తడి పెట్టని వాడు లేదు. కాని ఎడుటివారి కన్నీరు చూడలేని ఆ అమాయకురాలికి తమ కన్నీరు చూపలేక పోయాడు. బాధను, అవేదనను దిగమింగారు. చివరకు ఆ అమ్మాయి పసుపు కుంకుమ తుడిచివేసే ధైర్యం చాలలేదన్నారు. అందుకే ఆ అమ్మాయిలో ఆశవా తుందివేయలేక పోయారు. విన్నలాంటి ఆ చిన్నారి ఎవరికీ కాదే తమ గుండెల్లో దాచుకున్నారు.

ఇక ఆ అబ్బాయి రాకకోసం, చిలువెల్లా కనులుచేసుకున్న ఆ అమ్మాయికి కొంగానం విన్పించడంలేదు. గున్నమామి పూత కన్పించడంలేదు. కాలువ కన్నీటి కాలైంది. గోదావరి ఊరిగా కదిలింది - ఆమె గుండెలో దిగులు బోటుచేసుకుంది.

వరిగ్గా ఆ స్థితిలో ఆ పూరొద్దాడు మరో డాక్టరు. పోలిక అంతా ఆ అమ్మాయి ప్రియుడే, ఆయన్ని చూచి పూరం తా దిగ్భ్రాంతు లైంది కాని అమ్మాయి పరవశించింది. పరవశ్యం త్రొక్కింది. అయితే నిజంముందు ఆమె నిజాలాని ప్రయత్నించినా నిలవలేకపోయింది. ఇదీ ఆ అమ్మాయి కథ కారద విషాదగాథ. ఇదంతా చిత్రంలో ఫ్లాష్‌బ్యాక్ కథే అనలు కథ వేరేవుంది. అది ఆ అమ్మాయిని కాపాడేందుకు డాక్టరు, ఆయన భార్య ఎడిన బాధ.

మొత్తంమీద నావెల్ట, నెర్రెటీవున్న కథా చిత్రం అన్నప్పుడు ఏవీ ఎజుంర్ ప్రైజెస్ యీ చిత్రం.

మామూలుగావుంటే ఒక పాడ్యులా కథ కాదు - పన్నివేశాలు కాదు - "పైకి కన్పించే పిరాలుకాదు - కన్పించని పిరాలెన్నో కొందరి జీవితాల్లో దాగుంటాయని" నిరూపించే యీ చిత్ర కథ, పన్నివేశాలు ప్రేక్షకుణ్ణి కదిపి కుదిపేస్తాయి - అలోచన, ఉత్కంఠత కలిగిస్తాయి మానవ.

బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు అయా పన్నివేశాలకు జీవంపోశాయి. కాదువైన, లోతైన మాటలతోపాటుతక్కువే చెబుతుకులు నివారణం అయిన కలాపికి బహుపరచా .విశ్వనాథ్ దర్శకత్వం పన్ని ప్రియుడే, ఆయన్ని చూచి పూరం తా దిగ్భ్రాంతు లైంది కాని అమ్మాయి పరవశించింది. పరవశ్యం త్రొక్కింది. అయితే నిజంముందు ఆమె నిజాలాని ప్రయత్నించినా నిలవలేకపోయింది. ఇదీ ఆ అమ్మాయి కథ కారద విషాదగాథ. ఇదంతా చిత్రంలో ఫ్లాష్‌బ్యాక్ కథే అనలు కథ వేరేవుంది. అది ఆ అమ్మాయిని కాపాడేందుకు డాక్టరు, ఆయన భార్య ఎడిన బాధ.

మొత్తంమీద నావెల్ట, నెర్రెటీవున్న కథా చిత్రం అన్నప్పుడు ఏవీ ఎజుంర్ ప్రైజెస్ యీ చిత్రం.

మామూలుగావుంటే ఒక పాడ్యులా కథ కాదు - పన్నివేశాలు కాదు - "పైకి కన్పించే పిరాలుకాదు - కన్పించని పిరాలెన్నో కొందరి జీవితాల్లో దాగుంటాయని" నిరూపించే యీ చిత్ర కథ, పన్నివేశాలు ప్రేక్షకుణ్ణి కదిపి కుదిపేస్తాయి - అలోచన, ఉత్కంఠత కలిగిస్తాయి మానవ.

బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు అయా పన్నివేశాలకు జీవంపోశాయి. కాదువైన, లోతైన మాటలతోపాటుతక్కువే చెబుతుకులు నివారణం అయిన కలాపికి బహుపరచా .విశ్వనాథ్ దర్శకత్వం పన్ని

'ధనమా? దైవమా?'లో ఎన్.టి.రామారావు

వేళాకు మరింత పరిపుష్టిని చేకూర్చింది. కథాగమనంలో వెనులేనంత వేగం వుంది. ముందేం జరగబోతుందో ప్రేక్షకుడు పూహించ లేనంతగా, పుక్కిటకథో పన్నివేళాలు పాసిపోలాయి అందవడుచు లంకా గోదావరిలో వెలుగు దివ్వెలు వదలి వెళ్ళేసన్నుడు...కారదలో పీ భర్తకోసం అన్ని దివ్వెలుండగా ను వ్వెండుకమ్మా యాక్కడి అని అమె అన్న అనే పన్నివేశ చిత్రీకరణ దర్శకుని ప్రతిభకు నిదర్శనం. అలాంటి నిదుపలెన్నో దక్కుకుని మండి అందుకుందీ చిత్రం,

ఇక చక్రవర్తి సంగీతం మరో కొత్త దనం.పన్నివేళాలు నడిచినంతసేపు ఒక సంగీత పాదవాన్ని నవిదేయించడం ఎంతో నిజేగా వుంది. పాటలకు కూర్చిన బాణీలు కూడా చాలా గొప్పగా వున్నాయి.

"కారదా.నమజేగా" అనే నారాయణ రెడ్డి గీతానికి కూర్చిన బాణీ హైలైట్. 'ప్రేమలెల్లిన చేనున' అనే మరో పాట చిత్రీకరణ హృద్యంగా వుంది. "ఏ గుడిలో గంటలు" అనే మరో పాట యిన్ని చోటే పాపులర్‌ఐంది.

ఇక కారదా-కారదమళ్ళీపుడుపురానివలన వంచించిందని చెప్పాడు చిత్రానికే జీవమైన ఆ పాత్రకు విషాదం, అమాయకత్వం మేళవించి పిలంగానే జీవం పోసింది.

డాక్టరుగా శోభనబాబు డ్యూయల్ పాత్రలో ఎంతో హుందాతనంగా. పందు దొరికినే భార్య బుగ్గలు దురిచూచే చిలిపి వాడిగా స్వవిద్యాన్ని ప్రదర్శించాడు. తన ఎద జీవితానికొక కొత్త పలవు. ఈ చిత్రం.

భర్తను అర్థంచేసుకొని, ఆయన చిత్త వృత్తికి తొడ్పడేలా వ్యవహరించిన ఒక డాక్టరు భార్యగా జయంతి, చెల్లెలికోసం తన జీవితాన్ని బహుమతి పెట్టిన కారద అన్నగా పద్మనాభం, యింకా రావు గోపాలరావు తమ అవదుంపేరకు నటించారు.

అదా రామలింగయ్య, రాజబాబు ఉ 'పిచ్చితండ్రీ తనయా' పన్నివేళాలు యీ చిత్రంలో తక్కువని హాస్యానికి బోటు చేసుకున్నాయి.

దక్కని ప్రకృతి సుందర దృశ్యాలు, ప్రశాంతమైన గ్రామీణ వాతావరణంలో జి కె రాము కెమెరాకు పక్కని పని పెట్టి ఈ చిత్రానికి నిర్మాత పి. రాఘవ రావు.

ఆంధ్రలో ఈ చిత్రం జోరీ పిక్చర్స్ ద్వారా విడుదలైంది.

—వీరా

"పద్మవ్యూహం" ఈ నెల 12 విడుదల

ఉషశ్రీ సమర్పించు పుష్పాంజలి ప్రొడక్షన్స్ చిత్రం "పద్మవ్యూహం" ఆంధ్రలో ఈ నెల 12న విడుదలకు సిద్ధంగా వుంది.

పి. చిన్నపరెడ్డి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించిన యీ చిత్రానికి నిర్మాత పి. ఇన్నారెడ్డి. పూర్ణాపిక్చర్.

ఈ నెల 12 న విడుదల కానున్న 'పద్మవ్యూహం' చిత్రంలో సత్యనారాయణ, చంద్రకళ.

డి. వి. ఎస్. వారి "ధనమా? దైవమా?"

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రం "ధనమా? దైవమా?"లో లాయర్ రామచంద్రరావు పాత్రధారి శ్రీ ఎన్. టి రామారావు. చిత్రం అనుభవంలో, విడుదేవగా వుంటూ కట్టుకొన్న భార్యను, తన్ను నిద్దర్ని పోషించలేక అష్ట కష్టాలు పడుతూ, కొన్నాళ్ళకు రామచంద్రరావు అంతస్తు, హోదా పెరిగి, ధనవ్యామోహంతో, భోగాన్ని కోరుతూ ఉండగా అపాత్రకు పంపించిన రెండు దిక్కులు తనకు కూడా యీ పాత్ర ఎంతగానో నచ్చిందని పదే పదే శ్రీ రామారావు చెప్పారు.

ఇక, నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు దక్షిణదేశంనుంచి వచ్చేశారు. వారి ఆనందాన్ని శబ్దాలకుకూడా అవదులు లేవు.

"ధనమా? దైవమా?" చిత్రాన్ని ఎన్. టి రామారావు ఉన్నదున్నట్లు కాపీకగా విడుదలచేయాలని నిర్మాతలు సంకల్పించారు. శ్రీ రామారావు పుట్టిన రోజు మే 28 న పండుగరోజుగా, మె 24 న యీ చిత్రం విడుదలవుతున్నది.

ఈ చిత్రానికి దర్శకుడు: శ్రీ పి. ఎస్ రావు నిర్మాత: శ్రీ డి. వి. ఎస్. రాజు

వారసురాలు

ఇటీవల విజయా గార్డెన్స్‌లో యువ రచయిత గోపి వ్రాసిన - నాదాంపంచే లోకంతరీ నాద్యంజేసే వాగూ నదులుగురిన నవ్వుంకోసం అరాలిలే ఈ రోజుల్"

అనేపాటను ఎస్. జానకి పాడగా సౌండ్ ఇంజినీర్ స్వామినాథన్ రికార్డు చేశారు. ఈ పాటను విజయవిక్కం మీద దర్శకుడు వి హనుమాన్ చిత్రీకరించారు. నిర్మాత వి. వి. కృష్ణమూర్తి, విడుదల శ్రీ కుమారస్వామి ఎక్స్ఛేంజ్ అంధలో, ఈ చిత్రం ఇప్పటికి దాదాపు 12 రీళ్ళు పూర్తి అయింది.





'కన్నకొడుకు' చిత్రంలో నాగేశ్వరరావు, రమాప్రభ, లక్ష్మి.

"కన్న కొడుకు" ఈనెల 11న విడుదల

ధనము - మగువ - యీ రెండూ మనిషి జీవిత గతినే మార్చేస్తాయి. గమ్మత్తయిన మత్తుకలిగించి - చిత్తుచేసే శక్తి ఆ రెండింటికే వుంది. రెండింటిలో ఏ ఒకటి. ఆమళపించినా- మైకమే...రెండూ దొరికితే యింక చెప్పాలా?

ఇదా మనిషి కోరుకొను మైకం!
ఇదా మనను తీర్చగల లోకం!!
జగేలు మంచి జీవితం!
పకాలు మంచి యవ్వనం!!

అని పాటించి - ఉడికించే - అంగడత్తె. అడుతూ పాడుతూ వయ్యారాలు వలకబోస్తూవుంటే ఆ వాతావరణమే వృత్తం చేస్తుంది, యిక మనుష్యుమాట ఒక లెక్కా...!

ఈరోజుల్లో ఆ పాత్రధారి ఎవరు? అని ఆలోచించేదేవరు? ఆ పాత్రధారి ఎవరు? చిత్తు చేసిందెవరు?

చిత్తయిందెవరు...!

నాగేశ్వరరావుతోపాటు గుమ్మడి, రాజబాబు, లక్ష్మి, అంజలి మొదలైనవారు ముఖ్యపాత్రలు ధరిస్తున్న యీ చిత్రానికి...

సంభాషణలు: బొల్లిముంత శివరామకృష్ణ, సంగీతం: టి తరవిరావు, కెమెరా: పెద్దిరాజు, ఆర్ట్స్: జి. వి. మధ్యారావు, మాటలు: శ్రీహరిరావు, నృత్యాలు: పిల్లి సంపత్, దర్శకత్వం: వి మధుసూదనరావు నిర్మాత: జి. రాధాకృష్ణమూర్తి, విడుదల: ఈనెల 11 న నవయుగ ద్వారా.

షరీఫ్ బద్మాష్ ఈనెల 11 విడుదల

నవరత్నస్ ఇంటర్నేషనల్ వారి కుస్టమ్ కలర్ హిందీ చిత్రం 'షరీఫ్ బద్మాష్'

'పీతా భార్ గీత్' లో కంటే హేమ మాలిని మరి త అద్భుతంగా నటించిన ఈ చిత్రంలో ధర్మేంద్ర, హేమ, అజిత్, శత్రుఘ్నసిన్హా, తనూజ ముఖ్య పాత్రలు పిర హించారు. ఆర్. డి. బర్మన్ సంగీత దర్శకుడు. ఆంధ్రలో శ్రీ వెంకటరమణ పిక్చర్స్ ద్వారా మే 11 న విడుదల చేయబడుతూ వుంది.

"కన్నె వయసు"

మలయాళంలో ఫిలింఫేర్ అవార్డు పొంది బాక్సాఫీసు విజయాన్ని సాధించిన 'దంపరత్' చిత్రాన్ని తెలుగులో శ్రీ గౌరీ ఎంటర్ ప్రైజెస్‌వారు "కన్నె వయసు" అనే పేరుతో ఇరువదిమూడు రోజుల్లో షూటింగు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని జూన్ రెండవ తేదీన విడుదలచేయాలని సర్వ సన్నాహాలు చేస్తున్నారు.

మనసులో చిన్నప్పుడు చిగురించిన బాధలే స్థిరంగా నిలిచిపోతాయంటారు పెద్దలు. ఆ పెద్ద భూత్ లంగా, బ్రహ్మ రాక్షసమనం...దానికావుదాను మాలి,అతని బాబుడు శాంతి చిన్నపిల్లవయసంలేత అందరి దోసు డమ వుగా వుండేవి. రామూ - రాజంలో బాలా ఎక్కువగా డమ వుగా వుండేది. రామూ కవి. హృదయం, శాంతి శరీరంలో కాలం తెచ్చిన మార్పులకు బదే అయింది. తన చేతుల్లో గోరంటాకు పేపేకడిగి అమాయకంగా వరికిచేరకుపడగానే అతను పులకరించిపోయి...

'నన్ను పెళ్ళి చేసుకుంటావా, శాంతీ?" అని అడిగాడు రాము.

"అబ్బ...పెళ్ళి మాటల్లో వడిపోతే బోలెడువని ఆగిపోతోంది. తన్నుకోండిగిపి తీరవాలి" అంటూ బుగ్గలు విరిసిన సిగ్గుతో కన్నె కనులలో సోయగాలు పోయింది.

రోజారమణి తెలుగులో ప్రథమంగా కథానాయిక పాత్ర పోషిస్తున్న శ్రీ గౌరీ ఎంటర్ ప్రైజెస్ వారి "కన్నెవయసు" లోని పక్కని దృశ్యం...యీమె కాక, మరొక ముఖ్యమైన రెండు పాత్రలలో లక్ష్మి కాంత్, యం. ఏ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మాటలు: అరిపిల్లు, సంగీతం: సత్యం' కెమెరా - కె. సత్యనారాయణ, దర్శకత్వం: ఓ. యస్. ఆర్. ఆంజనేయులు, నిర్మాణ - యస్. రామనారాయణ, నిర్మాత - ఎస్. పి. ఎల్. నరసింహారావు, విడుదల - పూర్ణా.



'ఇదా లోకం' చిత్రంలో శోభన్‌బాబు,

'కన్నెవయసు' చిత్రంలో రోజారమణి

'రాత్రి కావత్తరే' చిత్రంలో ప్రేమ్‌నాథ్

చిత్రసమీక్ష

హంగామా

యాభై లక్షల రూపాయలు అడ నెంబర్లు అన్ని చేయూలనే సరకుపూర్తి చేయాలనికి లక్షమందన్న ఉద్దరు పనివారుల కత ప్రైవేటన్స్ పరిచయ్ వారి కుస్టమన్ కలర్ చిత్రం "హంగామా".

కోటి రూపాయలు సంపాదించిన గరీబ్ నవాజ్, వసీల్ తండ్రి అందులో 50 లక్షల రూపాయలు అడ నెంబర్లు అన్ని పెట్టాలని, లేకపోతే అస్తిపంజరం దానం చేయాలని వీలునామాలో వ్రాస్తాడు.

పనివారి తనవికి వచ్చిగాంచిన ఇద్దరు అన్నదమ్ములకు యాభై లక్షల రూపాయలు ఎవిధంగా అప్పచేయాలో తెలియక ఆస్తిని కాపాడేయడంలో మునుపైన తమ మేనల్లుడ్ని పిలుస్తారు.

మేనల్లుడిచ్చిన సలహా ప్రకారం సమస్త పనివారి వ్యాపారాలపైన, గుర్రపు పందాలపైన, తరతర జల్సాలు, వాతావరణపైన అద్దరన్నదమ్ములు అప్పచేశారు. కాని, సమస్త రాజ్యాలు ఎంత ప్రయత్నించినా ప్రతి పోటా భంగమే వస్తుంది. అడ నెంబర గడువు ముగిసింది. న్యాయవాదులు వీలునామాతో ప్రత్యక్షమయ్యారు. యాభై లక్షల రూపాయలు అప్పు విషయం ఏవిధంగా ఏమి తెలిసారో తెలుసుకోవలసి చూడాలి.

ఏవిధంగా అన్నదమ్ములుగా కిషోర్‌కుమార్ జానీవాకర్‌లు బాగా నటించారు. జానీ మేనల్లుడు ఆనీడీన్‌గా నటించిన మెహమూద్, జానీన్ ప్రేయసిగా నటించిన అరుణా ఇరానీలు, హోటల్ యజమానిగా పెట్టిన భారతమళ్ళించిన పన్ని పేళ్ళు చిత్రానికి పన్నె తెచ్చాయి. సీనియర్ అన్నా,జీనత్‌అమన్‌లు హీరో,హీరోయిన్‌లుగా నటించారు. నాట్యకార హెలెన్, మెహమూద్ జూనియర్, ముక్రీ, బిన్‌బిన్, దూసర్‌లు మిగతాగు హాస్య పాత్రధారులంతా యిందులో వున్నారు.

కథ యస్. యం. అబ్బాస్, పాటలు అంజాన్, సంగీతం ఆర్. డి. బర్మన్ అందించారు. నవద్య గాయకులు. ఆషాభోస్లే పన్నారే. కిషోర్‌కుమార్. దర్శకత్వం యస్.యం. అబ్బాస్, నిర్మాతలు మోహన్ లాల్ జైన్‌రాయ్, బాబూలాల్ జైన్‌రాయ్ రంగ్‌రేంజ్ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో రిలీజ్ అయింది.

— జనార్దన రెడ్డి

లోఫర్

ప్రపంచంలో ఒక కుర్రవాణ్ణి కంటి వేళ పారిపోతూ యూనిక్ అమ్మకానికి ఒక వర్తకుని ఆశ్రయం పొందాడు తనకి ఆ తరిపోయినది ఆ వండ్రవ వర్తకుని కొడుకే అతని కూతురు నిమ్మలో తడుపుతుంది. తనకు ఆశ్రయం ఇచ్చిన "మామ"కోసం దొంగతనాలు సాగిందాడు. ఆ వర్తకుడు అమ్మకానికి దేశం అంతట ఎదురుచూస్తున్నాడు. మామ మాట తుడు పెళ్ళినాడు ఆ దొంగ అందరూ వచ్చారు. ఇంచరిని ఎరిగిన పోలీసులూ వచ్చారు. అయితే "తిరుగు దొంగ"గా పేరు పొందిన అతడు తాను పెద్ద మనిషినని ఎలా నిరూపించుకున్నాడు, అదే సెంచరీ ఫిలింస్‌వారు ధర్మేంద్ర, ముంతాజ్, ప్రేమనాథ్, కె.యస్. సింగ్, ఓంప్రకాష్ మున్నగు వారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ త్రయాం థ్రిల్లర్ 'లోఫర్' కథా వృత్తం.

దర్శకుడు ఎ. భీమ్‌సింగ్, సంగీతం - లక్ష్మీకాంత్ ప్యారేలాల్, ఎస్. ఎస్, సిరిగ్ ద్వారా ఆంధ్రలో త్వరలో విడుదలకానున్న చిత్రమిది.

మేమూ మనుషులమే

ప్రతి తల్లి తన బిడ్డ భవిష్యత్తులో ఉన్నతిలో ఆనందాని కొడుకనుకుంటుంది. తన జీవితం వాళ్ళకమైనా ఉద్ధారపడక తనకొడుకు విద్యా సంపన్నుడుగా పేద జీవితం గడపడం చూడలేక విద్యావంతుడిగా తీర్చి దిద్దమని దయామయి దయను అర్థిస్తుంది కన్న. మానవత్వం గల దయామయి కన్న బిడ్డను తన బిడ్డగా పెంచుతానని భాగ్యానం చేస్తాడు. ఇందు మనుషులతో పిర్యాల హృదయంతో తిరిగి వెళ్తుంది కన్న. ఈ రకమైన కథ, సేంద్రశ్రీ కళ్యాణాయ వారి 'మేమూ మనుషులమే' లో పిలిచి,అమున, కృష్ణంరాజు నాయకి నాయకులుగా నటిస్తున్న యీ చిత్రంలో చంద్రమోహన్, ప్రేమ రెండో జంట. జగ్గయ్య, పుష్పలత సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, పాక్షి రంగారావు. కె వి కరం, శ్యామ్ రాజ్ సరియు త్యోకిలక్ష్మి నటిస్తున్నారు. వీరుగాక ప్రసాద్, రవీంద్రనాథ్ మాదన నటులు

సహ శ్యామికి సన్నివేశంగాన్న లొకేషన్స్‌లో దర్శకుడు కె. దాసన్న అతి వేగంగా చిత్రీకరించారు

మాటలు: పినిశెట్టి; పాటలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: యస్ యస్. విశ్వనాథన్, నృత్యదర్శకుడు: హీరాలాల్, స్టంట్: జూడోరత్నం. ఆర్ట్: దిలీప్‌సింగ్, ఎడిటర్: కె సుదర్శనం, కెమెరా: ఎ. రామ్మూర్తి రావు, అసోసియేట్ డైరెక్టర్: కర్ణ, ప్రొడక్షన్: యస్, యస్. వీరంకంకన్, రామారావు, నిర్మాత: వాసంతి.

రిలీజ్: శ్రీ పిక్చర్స్.

'మేమూ మనుషులమే' చిత్రంలో జమున, కృష్ణంరాజు.

'విప్లవకారులెప్పుడూ స్వాతంత్ర్యాన్ని కొనుక్కోదలచరు'

లెనినిస్టు విప్లవకారుడు నికొలాయ్ బౌమన్ జీవిత చిత్రం

బైకిరింపులు, బుజగింపులు అశలు చూపడం, లొంగకపోతే తుంపంద పూసు కొనడం-విప్లవకారుల విషయంలో సమాజ విద్రోహశక్తులు అవలంబించే ఈ ఎత్తుగడలు ఎప్పుడూ, ఎక్కడా ఒకే విధంగా వుంటాయి కాని కొంచెం పాతబడ్డవి. సమాజ విద్రోహులకు తెలుసు. తమ రోజులు దగ్గరపడ్డాయని, ఏ ఒకరినో ఇద్దరినో దిగతీసితే, ప్రాణం తీసితే విప్లవోద్యమం ఆగదని, కాని తమ దురంతాలు మానవు.

1905లో రష్యన్ అభివృద్ధి విరోధులు, నికొలాయ్ బౌమన్‌మీద అలాంటి పూతకమే జరిపించారు. వాళ్ళు విసిగొంచిన "కర్రవేసా" బ్లాక్ హండ్రెడ్స్‌కు చెందిన దురంతకుడు వెనుకనుంచి వచ్చి ఇనప గుండెతో 32 ఏళ్ళ యువ విప్లవకారుడు నికొలాయ్‌బౌమన్ ప్రాణాలు తీశాడు అయిన శవానికి జరిగిన అంత్యక్రియలు జారు ప్రభుత్వానికి, అభివృద్ధివిరోధులకుకూడా వ్యతిరేకంగా ఒక బృహత్ప్రదర్శనగా పరిణమించింది.

నికొలాయ్ బౌమన్‌ను విప్లవసంఘ నిర్మాణంలో పాల్గొన్నందుకు 1897 లో అరెస్టుచేశారు. అప్పటికాయన వయస్సు 24 ఏళ్ళు. జైళ్ళు, ప్రవాసశిక్ష అయినను భయపెట్టలేదు. జారిస్టు ప్రభుత్వ నిర్బంధాల నుంచి బయటపడి అయిన విదేశాలకు తప్పించుకుపోయి, అక్కడినుంచే తన కార్యక్రమం సాగించేడు.

1904 లో, నివ వోర్వ్ మాన్ని ఎన్నో నిక్కులు ఎదుర్కొంటున్న సమయంలో మాస్కోలో వి కార్మికవర్గంలో పనిచేసే దానికి లెనిన్ ఆయనను పంపించారు. గూఢచారులు, పోలీసుకళ్ళలో కనిపెట్టివుండకుండా ప్రభుత్వాధికారులకు అయన మాస్కో చేరుకున్న విషయం వెంటనే తెలిసి వెంటబడ్డారు.

అది మొదలు దాగుడుమూతలు. అది కాదం కన్నుకప్పి బౌమన్ మాస్కోలో అనేక తరగతులవారితో సంబంధాలు పెట్టుకొన్నాడు. అక్కడ ప్రయత్నములయిన మేధావులను కలుసుకొన్నాడు. మాస్కో అప్పటియేజదుకు సంబంధించిన కళాకారుల్ని కలుసుకొన్నాడు. నవ్వా మోగాలోన్ అనే కొటీశ్వరుణ్ణి కలుసుకొన్నాడు.

మోగాలోన్ వింతక్కత్తి. తనకు బోల్షివిక్కులంటే అభిమానం ప్రేమా లేదంటాడు. రహస్యను సమాజం విప్లవమైతే కంపుకొడుతూంది. మారిన వ్యవస్థ రావాలి. ఆ విషయంలో లెనిన్ చెప్పే అశయాలలో నిజాయితీ కనిపించింది కనక నమ్ముతున్న వంపాడు

బౌమన్ కార్యకలాపాలు బహుముఖం కార్మికులను నిర్మాణపరచడం దోపిడీ తరగతులు నడవడం, కనక్షాలు ముద్రించడం వంటివి చేపడుగుడి అడిగేసే ఆయన పని చేసేడు. పనిచేస్తూ పేదలకక్కలా వెంటబడుతున్న రహస్య పోలీసులకు దొరకుండా తప్పుకొంటున్నాడు.

కాని, ఒకరోజున దొరికి పోయాడు. బౌమన్‌ను జైలులో పెట్టారు. విప్లవోద్యమంతో సంబంధం పెట్టుకోవని బాగానే యిస్తే వదిలేస్తామన్నారు

"స్వాతంత్ర్యం కొనమేకదా పోరాడు న్నానంటూ; స్వాతంత్ర్యం ఇస్తున్నామంటే కాదంటాడేం?" అని ప్రశ్న.

"స్వాతంత్ర్యాన్ని కొనుక్కోదలచడం లేదు" అని బౌమన్ సమాధానం.

జైలులో బౌమన్ విహారవ్రతమే ప్రారంభించాడు. కార్మిక సంఘాలు అయిన పనివారు కోడుతూ అధికార్ల వద్దకు రాయబారం నడిపాయి.

అధికార్ల మొండి సమాధానాలు సమాధానంగా మాస్కో కార్మికులు సమ్మెప్రారంభించారు. అధికార్లు దిగివాక తప్పలేదు.

బౌమన్‌ను విడుదల చేశారు.

కాని, రెండో పెద్ద ఆయనను కడ ముట్టే దాని పళ్ళయిందాడు. అందుకు బ్లాక్ హండ్రెడ్స్ కర్రవేసను నియమించాడు. (ఇప్పుడో విప్లవకర్తల్ని ఎదుర్కొవడానికి అభివృద్ధి విరోధకవర్గాలు 'బ్లాక్ హండ్రెడ్స్' పేరుతో దురంతకుల్ని పోగుచేశాయి.)

ఒకరోజున బౌమన్ మాస్కో వీధిలో వెడ్డి అంచలో విహరిస్తూండగా ఒక దురంతకుడు వెనుకనుంచి వచ్చి ఇనుప గుండెతో తలపై బాంబుట్టి చంపేశాడు.

ఆ దురంతకుడ్ని మాస్కోనగరమే హాహాకారాలెత్తి పోయింది.

వివిధ వర్గాలకు చెందిన పౌరులు కార్మికవరం నాయకత్వాన బౌమన్ భౌతిక కాయాన్ని పెద్ద పూరేగింపుగా తీసుకెళ్ళి అంత్యక్రియలు జరిపారు. ఆ పూరేగింపు జారిస్టు ప్రభుత్వానికి, దేశద్రోహశక్తులకి వ్యతిరేకంగా నినాదాలు జరిపిన పెద్ద రాజకీయ ప్రదర్శనగా అయింది.

దానిని భగ్నపరచడానికి 'కర్రవేస' పద్మాలూ,పోలీసులూ చేసిన ప్రయత్నాలను కార్మికులు భగ్నంచేసి పూరేగింపును నిర్వహించడం సాగించారు.

1905 రష్యా విప్లవంనాటి ఈ సంఘటనను మాస్ ఫిలిమ్ స్టూడియో తీసిన చిత్రాన్ని ఇటీవల మద్రాసులో సోవియట్ కల్చరల్ ప్రదర్శించారు.

బౌమన్ శతజన్మదినోత్సవ సంవత్సరం ఇది 1873 లో అయన కాకాసస్‌లో పుట్టారు.

పెమ్మాన్ తుమనోవ్ దర్శకులూ, గియోర్గి కుపరిన్, పెమ్మాన్ తుమనోవ్‌లు స్క్రీన్‌ప్లే రచయితలుగా, తీసిన ఈ చిత్రం ప్రేక్షకులను రెండున్నర గంటల కాలం కదలకుండా కూర్చోబెట్టింది.

"అవంతి"

బౌమన్ హతాత్తుగా మాస్కో వీధులలో తన భార్యను కలుసుకొన్నాడు.

బౌమన్ భౌతిక కాయంతో మాస్కో ప్రజలు జరిపినపూరేగింపు విప్లవ ప్రతీఘాత శక్తులకు వ్యతిరేకంగా సాగిన రాజకీయ ప్రదర్శనగా రూపొందింది.

మార్కెట్ ధరలు

విజయవాడ, మే 6

విజయవాడ అన్‌స్టాండ్ మార్కెటింగ్ డైరెక్టరు నెలు అందజేసిన 4-5-73 నాటి రోజు ధరలు (క్వింటాళ్లలో సరఫరా అయ్యిన సమ్మతి విపరా).

ధాన్యం

	నెల్లాళ్లు	అమ్మకపు
విజయవాడ	—	—

బియ్యం

విజయవాడ	140-00	122-00

అపరాలు

	కందులు	పెసలు	మినుములు
విజయవాడ	160-00		185-00
రాజమండ్రి	140-00		180-00
గుంటూరు	160-00		185-00
	పెసర		శనగలు
విజయవాడ	205-00		148-00
రాజమండ్రి	218-00		—
గుంటూరు	230-00		150-00

వేరుశెనగ

	పప్పు	మూట
విజయవాడ	—	700-00
నంద్యాల	332-00	660-00

బెల్లం

	1 వ రకం	2 వ రకం
అనకాపల్లి	175-00	168-00
తాడేపల్లిగూడెం	182-00	150-00

ధనియాలు

విజయవాడ	260-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
తుర్గిరాలు	404-00	380-00
కడప	380-00	343-00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	340-00	310-00

ప్రత్తి

	పొడవు	శక్తి
అకోలా	241-00	286-00
వాషిమ్	—	—

దంతపండు

	1 వ రకం	2 వ రకం
విజయవాడ	350-00	320-00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	500-00	—
పాలకొల్లు	500-00	600-00

ప్రైవేట్ బస్సు యజమాన్లకు ఆర్.టి.సి. ఉన్నతాధికార్ల హెచ్చరిక

పర్మిట్ రద్దు : గుంటూరుజిల్లాలో కొత్తరూట్లలో ఆర్.టి.సి. బస్సులు తిరగని స్థితి

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

గుంటూరు, మే 4

గుంటూరు జిల్లాలో పలు కొత్త ముఖ్య మైన రూట్లలో ఆర్. టి. సి. బస్సులు కొత్తగా నడవకుండా ప్రైవేట్ బస్సు యజమానులు తమ ఇష్టానుసారం అందరితో ఆర్. టి. సి. అధికార్ల పై వత్తిడి తెచ్చినట్లు, అధికార్లు వారితో లాలూచీ అయినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

గుంటూరుజిల్లాలో 58 అందమైనరూట్లలో బస్సులు నడుపుటకు పర్మిట్ యివ్వవలసిందిగా జిల్లా ఆర్. టి. సి. తనిఖీ అధికారి ఆర్. టి. ఎ కు కోరారు.

కొన్ని పర్మిట్లు మంజూరయినట్లు ఎప్రిల్ 10 అసాధారణ గజెట్‌లో వెలడించింది. ఈ మెమోకు ఏప్రిల్ 11 న తేదీ వ్రాతకలో పోటీ నోటీసు (ప్రచురించ బడింది.

బస్సురూటు మంజూరు చేయ బడిన విషయం తెలుసుకొన్న ప్రైవేట్ రూట్లకు చెందిన యజమానులు, జిల్లా రవాణా సలహా సంఘ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ పీతాని సాంబశివరావు "అగ్రహం" చెందారు. జిల్లా ఆర్. టి. సి. అధికారిని బదిలీ చేయిస్తామని హెచ్చరించగానే ప్రకటించారు.

ఏప్రిల్ 12 న కార్యాలయం అన్నది కాదుతో నీకు రద్దులు ఇచ్చి, లాలూచీ పరాన్న తెలియ వచ్చింది. కొత్త రూట్లలో ఆర్.టి.సి. బస్సులు తిప్పుతూ ఉన్నతాధికారులు హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

గుంటూరుజిల్లా అధికారిని హైదరాబాదు బదిలీ చేస్తూ ఏప్రిల్ 11 న ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 1 న రిటైర్ కావాలని యీ ఉత్తర్వులో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

పోటీ నోటీసు ద్వారా ప్రకటించబడిన రూట్లలో కొన్నింటికి ఏప్రిల్ 23 న ఆర్. టి. ఎ కు జిల్లా ఆర్. టి. సి. అధికారి పర్మిట్లను కోరారు. కొన్ని రూట్లకు మాత్రమే పర్మిట్ యివ్వడం జరగింది. ముఖ్యమైన అన్ని రూట్లకు పర్మిట్ లభించలేదు.

నరసరావుపేట - చిలకలూరిపేట, నరసరావుపేట-పెదకూరపాడు, నరసరావుపేట-గుంటూరు, విజయవాడ వయా టి.వి. కావటోరియం. 3. గుంటూరు - నిజాంపట్నం వయా ప్రత్తిపాడు, బాపట్ల. 4. రేపల్లె - తెనాలి దీని వయా విజ్ఞాపురి పాలెం 5. తెనాలి - పొన్నూరు వయా పెదరాపాలెం 6. గుంటూరు - రేపూడి వయా పెదపలి, పేరుగుంటపాళ్ళ, పిట్టలి. ఈ అందమైన రూట్లకు పర్మిట్ లభించలేదు.

పర్మిట్ లభించిన రూట్లలో మే ఒక వ తేదీనుండి ఆర్.టి.సి. బస్సులు నడ పవలసి వున్నది. అయితే మే ఒకవ తేదీనే పోటీ కావలసిందిగా ఎప్రిల్ 30 వ హైదరాబాద్‌నుండి జిల్లా ఆర్. టి. సి. అధికారికి టెలెక్స్ ఉత్తర్వు వచ్చినట్లు, దీనిపుటే అధికారి కూడా గుంటూరుకు అతిరోజున చేరుకున్నారని తెలియవచ్చింది.

ఆర్. టి. సి. బస్సులకు పర్మిట్లకు రూట్లకు చెందినవారందరిని పిల్చుతున్నారు. ప్రైవేట్ బస్సు యజమానులు తాట్లుగా వ్యవహరిస్తూ కార్యాలయ కార్యక్రమం కల్గించే ఇబ్బంది ప్రకటించి ఉండిపోవ్వాలు.

ఉన్నతాధికారుల తర్జన భర్జన పరిణామంగా మంజూరయిన కొత్త రూట్లలో కూడా ఆర్. టి. సి బస్సులు తగిన స్థితి ఏర్పడింది.

ఆర్. టి. సి. బస్సులు తమరూట్లలో తిరిగి విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొనవలసిందిగా అధికారులకు నిర్దేశించి ఆర్. టి. సి. కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

లోకువ్యాపార స్వాధీనాన్ని వ్యతిరేకించే వారికి ప్రభుత్వ హెచ్చరిక

హైదరాబాద్, మే 4

అహార ధాన్యాల లోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యాపారులు చేస్తున్న ప్రచారం హద్దులుమీరితే అంతకంగిక భద్రతాతత్వంక్రింద అరెస్టు చేయగలమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనను విడుదల చేసింది.

లోకు వ్యాపారులకు ప్రతినిధులుగా చెప్పుకుంటున్న అహార ధాన్యాల వ్యాపారులు, కొన్నిరంగాలు లోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న విధానానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి ప్రయత్నిస్తే తీవ్ర నిరోధాలను ఎదుర్కొనవలసి వుంటుందని హెచ్చరించింది.

వ్యాపారం ప్రచారం హద్దులు మీరితే అంతరంగిక భద్రతా చట్టం, అత్యవసర వస్తువుల చట్టం, కారక క్రమ్యవస్థితిలోని ఇతర అంశాలను అనుసరించి చర్యలను ప్రభుత్వం హెచ్చరించింది.

అహార ధాన్యాల సరఫరా పూర్తిగా పెంచవలసిన ప్రజలకు హామీ యిచ్చింది.

కొంగ వ్యాపారులు, విశ్వసనీయులు, అక్రమ లాభార్జన పరుల తర్జనను కాగ్రత్తగా కలిపెట్టవలసిందిగా కలెక్టర్లను ఆదేశించింది. అవసరమైన తర్జనను కూడా తీసుకోవాలని ఆదేశించింది.

గురండి మునసబు హత్య

రేపూరుపల్లి, మే 5

పాతనల్లం జిల్లా గురండిగ్రామ మునసబు శ్రీ బోడపాటి రాజారావుపై గతనెల 25 వ తేదీ రాత్రి ఇంటిపట్టున పడుకొని వుండగా హత్యచేశారు.

ఈ గ్రామంలో పూర్వములు రెండు గ్రూపులు దాలాకాలంనుండి ఉగాలా పడుకున్నాయి. ఈ మునసబు ఒక గ్రూపుకు ముఖ్యుడు.

ఈ సందర్భంగా పోలీసులు ముగ్గురు హరిజనులను కస్టడీలోకి తీసుకున్నారు. సుబ్రహ్మణ్యం గారిపంపిన కుక్కలను కెప్పుం దాయి. ఇవి కక్షిదారు మరణంగా గుర్తించు కనుగొన్నాయని చెప్పుకున్నారు. కేసుదర్యాప్తు జరుగుతున్నది. (వి. వి.)

కిసింగర్ మాస్కో రాక

మాస్కో, మే 4

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక దూత హెన్రీ కిసింగర్ పోలియట్ నాయకులతో చర్చలు జరపటానికి ఇటిపాయింట్రం యిక్కడికి వచ్చారు.

మెమొరాండం

(1 వ పేజీ తరువాయి)

ప్రాజెక్టు నిర్మాణంకు అధిక ప్రాముఖ్యత ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. శ్రీశైలం ప్రాజెక్టు 1961 లో ప్రారంభమైనప్పటికీ, పనులు కొంత మేరకు ఆ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు.

శ్రీశైలం ప్రాజెక్టు ఎక్కువ విద్యుత్ శక్తి చేయడానికేకాక, ఆ ప్రాజెక్టు రాయలసీమ నెల్లూరు జిల్లాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

ఈ ప్రాజెక్టు పూర్తయితే, కృష్ణానది వరదనీటిని పెన్నార్ నదికి మళ్ళించవచ్చు ఆ విధంగా అటు కడప జిల్లాలోని మైలవరం ప్రాజెక్టుకు, నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టులకు ఉపయోగపడతాయి.

అంతేగాక శ్రీశైలం ప్రాజెక్టు - నాగార్జునసాగర్‌కు ప్రత్యామ్నాయ రిజర్వాయర్‌గా ఎదిగేస్తుంది.

దారినన్ని విధుల సరళమా చేయక ఈ ప్రాజెక్టు పనికి వత్యరమే పూర్తిచేయక పోవడం ఏ విధంగా చూచి నా మూర్తత్వమే కాగలదు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రం తన ఆధ్యక్షతగానైనా తీసుకోవాలి లేకపోతే దాని పనిని పూర్తి చేయగలనైనా పనుకూర్చాలి. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైతే పూర్తయ్యేలా చూడాలి.

ఒక్కొక్కచోట 2000 మెగావాట్ల ఉత్పాదక శక్తిగల అణు ప్రాంతీయ, మూడో థర్మల్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే విషయమై కేంద్రం యోచిస్తున్నది. అందులో ఒక ప్రాజెక్టును మన రాష్ట్రంలో రామగుండంవద్ద ఏర్పాటుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలి.

6 వ ప్రణాళిక కాలంలో దక్షిణ భారతంలో ఒక అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయమై ప్రస్తుతం ఒక ప్రతిపాదనకున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తేవాలి.

నిజాంసాగర్‌కు మరమ్మత్తు

నిజాంసాగర్ మరమ్మత్తు కార్యక్రమం ఆరు వెంటనే చేపట్టాలి.

నిజాంసాగర్ మరమ్మత్తు కార్యక్రమం ఆరు రు. 10 లక్షలు మంజూరుచేయడం జరిగిందని, రిజర్వాయర్ పని గేట్లకు సంబంధించిన పని కొనసాగుతున్నదని శ్రీ శరణ్ శ్రీ వై. వి. కృష్ణారావుకు తెలిపారు.

అగ్రికల్చరల్ అసిస్టెంట్సు అసోసియేషన్ ఆఫీసు బేరర్ల ఎన్నిక

హైదరాబాద్, మే 3

నల్లగొండ అగ్రికల్చరల్ అసిస్టెంట్సు అసోసియేషన్ సాధారణ సమావేశం గత నెల 29 వ తేదీన జరిగింది.

సమావేశం అసోసియేషన్ కార్యకలాపాలను సమీక్షించిన పిదప, నూతన సంవత్సరానికి ఈ క్రింది వారిని ఆఫీసు బేరర్లుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు, శ్రీ ఎల్. నరసింహారావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. రాజగోపాల్, కార్యదర్శి శ్రీ వి. కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ యం. శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీ యం. ఎ. జలీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీ టి. వి. నరసింహారావు ఎన్నికైనారు.

జంగారెడ్డిగూడెంలో బంద్ విఫలం

వేర్పాటువాదులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వత్తాసు

జంగారెడ్డిగూడెం, మే 4

జంగారెడ్డిగూడెంలో నేడు బంద్ విఫలమయింది.

పాఠశాలను తెరవమన్నారు. పాఠశాలలు మూసివేయించుటకు వేర్పాటువాదులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

బంద్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరుతూ వేర్పాటువాదులు విన్న అనుకున్నారు. బంద్ జరిగితే నిత్య జీవితానికి వస్తువులు లభించక పేదప్రజలు యిబ్బంది పడతారని, బంద్ జరపవద్దని విజ్ఞప్తి చేసిన కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా ఆందోళనకు దిగాయి.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జంగారెడ్డిగూడెం కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యస్. పి. పరిటాల పిలిపించి బందుకు వేయించడానికి ఎవరు యిచ్చారు అధికారం అని ప్రశ్నించారు. "వేర్పాటువాదులు కూడా బందుకు వేయించారుకదా" అని శ్రీ పరిటాల ప్రశ్నించగా యిట్టివంటివన్నట్లు మాట్లాడవద్దని అధికారి బెదిరించారు.

నేడు బంద్ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఆందోళన చేపట్టిన కార్యకర్తలు ఆందోళనకారులు ఆందోళన చేపట్టిన సమయంలో ఆ ప్రాంతానికి వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారిని అడ్డగించి, వారిని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి వారిపై కేసు పెట్టారు. ఈ విధంగా వేర్పాటువాదులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వత్తాసు పలికారని విమర్శించారు.

ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యిక్కడికి బదిలీఅయి పట్టి నాలుగురోజులే అయింది. ఆయన పాలకుడు ప్రజలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

పలుచోట్ల బంద్ విఫలం

ఏలూరు, మే 4

ఏలూరు, హనుమాన్ జంక్షన్, గుడివాడలలో బంద్ పాక్షికంగా విఫలమయిందని విజయవాడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఏలూరులో బంద్ వాతావరణంలేదు. హోటళ్ళు, షాపులు తెరవబడివున్నాయి. ఆర్. టి. సి. బస్సులు తిరుగుతున్నాయి.

హనుమాన్ జంక్షన్‌లో 5 గురు వేర్పాటువాదులు కొంతమంది చిన్నపిల్లలను వెంటపెట్టుకొని హడావుడిచేయ ప్రయత్నించారు. ఒక భారీకొట్టుపై రాళ్ళు వేశారు. ఏలూరునుండి వస్తున్న ఆర్. టి. సి. బస్సును అవి రాళ్ళు వేశారు. దానితో అక్కడ వున్న ప్రజలు ఆగ్రహించి వేర్పాటువాదుల తర్జనను నిరసించారు. హోటళ్ళను మూసివేయవద్దని కోరారు. ఆర్. టి. సి. కండక్టరుకు, కార్మికులు చొరవతో బస్సులను నడిపారు.

గుడివాడలో

గుడివాడలో బంద్ పాక్షికం విఫలమయింది. అక్కడక్కడ పాక్షికం మూసివేయబడి వున్నాయి.

గుడివాడ, బందరు, కైకలూరు, నూజివీడులలో మధ్య ఆర్. టి. సి. బస్సులు తిరిగాయి.

తిరుపతిలో విఫలం

తిరుపతిలో బంద్ పాక్షికంగా విఫలమయింది.

ప్రభుత్వ సంస్థలు, సహకార సంఘాలు యథావిధిగా పని చేశాయి.

అన్ని హోటళ్ళు, చిన్న షాపులు తెరిచి వున్నాయి.

మైలవరంలో

6 వ తేదీన బంద్ పిలుపునిస్తూ వేర్పాటువాదులు ఆందోళన సాగించారుమాత్రం జనం లేకపోవటం రాష్ట్ర నాయకుని ఆశోక థియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎదుటనిలిచి లేకుండా ప్రదర్శనచేసివెళ్లిపోయింది. ప్రజలు, ప్రజాసంస్థలు తీవ్రవ్యతిరేకతతో వేర్పాటువాదుల కుట్ర వదిలిపెడకుండా పోయింది. అన్ని వ్యాపార సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసినవి. ఆర్. టి. సి బస్సులు యథావిధిగా రూట్లలో తిరిగినవి. పాఠశాలలు మామూలుగా కొనసాగింది. బంద్ పూర్తిగా విఫలమైంది

పత్తెనపల్లిలో బంద్ విఫలం

పత్తెనపల్లి, మే 5

పత్తెనపల్లిలో నిన్న బంద్ పూర్తిగా విఫలమైంది.

నిన్న కిరాణాషాపులు, సస్త్రాలు దుకాణాలు, హోటళ్ళు, పండ్లకొట్లు మామూలుగా వ్యాపారంచేశాయి. యస్. టి. బోటు, నాల్గవ తరగతి ఉద్యోగులు సమయకు హాజరయ్యారు.

ఒక్క జూనియర్ కాలేజీ మినహా మిగిలిన అన్ని విద్యాసంస్థలు విద్యార్థుల పూర్తి హాజరుతో పనిచేశాయి

వేటపాలెంలో

వేటపాలెం, మే 4

'జై ఆంధ్ర ఫ్రంట్' బంద్ ఆదివారమని యిచ్చిన పిలుపు విఫలమైంది.

వేటపాలెం, కొండ్రపేటల్లో అన్ని దుకాణాలు, మార్కెట్లు, అపీసులు మామూలుగా పనిచేశాయి

కర్నూలులో బంద్ పూర్తిగా విఫలం

కర్నూలు, మే 5

జిల్లా కేంద్రమైన కర్నూలు పట్టణంలో నిన్న బంద్ పూర్తిగా విఫలమైంది.

వేర్పాటు ఉద్యమ నాయకులు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ప్రధాన కేంద్రమైన కర్నూలు జిల్లాలో అన్ని కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాలు బంద్ పిలుపును పాటించి చేయకుండా నడిచాయి.

బస్సులు, రిక్షాలు మామూలుగానే నడిచాయి.

కొన్ని పెద్ద దుకాణాలను మాత్రమే మూసివేశారు.

రాజమండ్రిలో పాక్షికంగా బంద్

రాజమండ్రి, మే 4

జై ఆంధ్ర ఫ్రంట్ పిలుపు మేరకు నిన్న పాక్షికంగా బంద్ జరిగింది.

కాలేజీలు, హైస్కూళ్ళు, ప్రైవేటు స్కూళ్ళు, ఇళ్లలో దుకాణాలు మూసివేయబడ్డాయి.

పిటీఎస్సులు, రిక్షాలు మామూలుగా నడిచాయి. హోటళ్ళు అమ్మకం సాగింది. ప్రభుత్వ కార్యాలయాలు పనిచేశాయి.

"జై ఆంధ్ర ఫ్రంట్" ఖండన

విజయవాడ, మే 5

విజయవాడలో నిన్నటి బంద్ పరిపూర్ణంగా పోలీసులు అత్యాచారాలు జరిపారంటూ జై ఆంధ్ర ఫ్రంట్ నేడు ఆరోపించింది.

ఫ్రంట్ స్టీరింగ్ కమిటీ శ్రీ టి. వి. కొండయ్య అధ్యక్షతన సమావేశమయి మూడు పెద్ద ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సమైక్యత వాదులు, కమ్యూనిస్టులతో కలసి విద్యార్థులను పోలీసులు తీవ్రంగా వేర్పాటువాదులపై పి.ఆర్.పి. ని ఉసిగొలిపవచ్చునని భావించినట్లు తీర్మానంలో ఆరోపించారు.

బందుకు పిలుపునిచ్చిన ఆదివారం నాడు విద్యార్థులపై పోలీసులు అత్యాచారాలు జరిపారని ఫ్రంట్ ఆరోపించింది.

ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫ్రంట్ ప్రకటించింది.

158 కేంద్రాలలో ప్రత్యేక బ్యాంక్ బ్రాంచీల ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 5

చిన్న రైతులకు రుణాలిచ్చేందుకై దేశవ్యాప్తంగా ఎన్నికచేసిన 158 కేంద్రాలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక వ్యవసాయ బ్రాంచీలను ఏర్పాటుచేస్తుందని అధికారవర్గాలు తెలియచేశాయి.

చిన్న రైతుల అభివృద్ధి ఎజెన్సీ, వ్యవసాయ కార్మికుల ఎజెన్సీల మొదలయిన ప్రత్యేక పథకాలను చేపడుతున్న ప్రాంతాలలోనే యీ బ్రాంచీలను ఏర్పాటు చేస్తారు.

గ్రామాల దమ్మంలో బ్యాంక్ బ్రాంచీలు లేనందువల్ల మారుమూల గ్రామాల్లో తమకు అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇబ్బందులను తొలగించేందుకు గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచీలు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం బ్యాంకులను కోరింది. దాని పరిధిలోగా గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచీల సంఖ్య 1860 నుండి 4860 కి పెరిగాయి.

అమెరికా దౌత్యాధికారి అపహరణ

గౌతమాలా (మెక్సికో) మే 5

అమెరికా కాన్సులేట్ జనరల్ పెర్సీ స్టాంటిస్ హత్యకు గురిల్లాలు అపహరించుకు పోయారు.

అయనను విడుదలచేయాలంటే మెక్సికో జైలులో వున్న 30 మంది కైదీలను విడుదల చేయాలని కోరారు.

కాన్సులేట్ నుండి ఇంటికి ట్రిప్పన్స్ కార్డ్ వెళుతుండగా పాయుధులయిన ముగ్గురు వ్యక్తులు ఆయనను అపహరించారని పోలీసులు అన్నారు.

నాంఫెన్ శివార్లలో అమెరికా విమాన ప్రమాదం

నాంఫెన్, మే 5

అమెరికా యుద్ధ విమానం ఒకటి కాంబోడియా వైపిక అవ్యక్తిపై నిన్న కూలిపోవటంతో 20 మంది చనిపోయారు.

అమెరికాకు జాతకరిక్షణంలో పనిచేసే యుద్ధ విమానం రన్‌వే నుండి పైకి లేచిన కొద్ది క్షణాల అనంతరం అవ్యక్తిపై కూలిపోయింది.

చనిపోయిన 20 మందితోపాటు మరో 40 మంది గాయపడ్డారు.

ఈ వైపిక అవ్యక్తి నాంఫెన్ శివార్లలో వున్నది.

ఏమి కారణాలు కాల్పులవల్ల విమానం కూలిపోయిందని కాంబోడియా వైపిక వర్గాలు తెలిపాయి అయితే ఇంజన్ లోపం వల్ల కూలిపోయిందని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది.

రెండెడ్ బండితో లారీ ఢీ

సైకిల్ ప్రయాణీకుని మృతి

రాజమండ్రి, మే 5

ఇక్కడికి సుమారు ఎనిమిది మైళ్ళ దూరంలో గల బూరుగుపూడి గ్రామం వద్ద నిన్న లారీ-రెండెడ్ బండి గుద్దుకున్న సంఘర్షణంగా రెండెడ్ల బండి తిరగబడి ప్రక్కనే వెళ్తున్న ఒక వ్యక్తిపై పడగా ఆ వ్యక్తి మరణించాడు.

(వి. వి.)

సంక్షేమ హాస్టళ్ళ స్వాధీనం

హైదరాబాద్, మే 4

వచ్చే విద్యాసంవత్సరం నుండి పర్మిషన్ పద్ధతుల్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

గవర్నరు పరిపాలనాధికారి శ్రీ హెచ్. వి. శరణ్ వత్రికా విలేకరులకు వీడియోవిషయాన్ని తెలిపారు.

షెడ్యూలు కులాల, షెడ్యూల్ తరగతుల వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు పర్యవేక్షణ పొందకపోతే కలుగజేయుటలో వస్తుతీరిన ప్రైవేటు హాస్టల్స్ నిర్వహణ యయ్యాయని భావించబడుతున్నది. హాస్టళ్ళు సరిగా నిర్వహించబడుటంలేదని భావించడం జరుగుతున్నది.

ప్రైవేటుగా హాస్టళ్ళను నిర్వహించే వ్యక్తుల పరిస్థితిని రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నూతన పథకం క్రింద ప్రభుత్వమే హాస్టళ్ళ నిర్వహణాధ్యక్షతను స్వీకరిస్తుంది.

రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు వేయి హాస్టళ్ళున్నాయి. ఈ హాస్టళ్ళలో దాదాపు 43 వేల మంది వున్నారు. తగు పౌష్టికాహారతో ఆవసరమైనవన్ని హాస్టళ్ళను నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ శరణ్ చెప్పారు

శ్రీ వై. వి. కృష్ణారావు హర్షం

హైదరాబాద్, మే 5

వచ్చే సంక్షేమ, గిరిజన సంక్షేమ హాస్టళ్ళ ప్రైవేటు మేనేజ్‌మెంట్లను రద్దుచేసి విద్యాసంవత్సరం నుండి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాపవరంపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు నేడొక ప్రకటనలో హర్షించారు.

ప్రైవేటు మేనేజ్‌మెంట్ల క్రింద ఉన్న హాస్టళ్ళు అవినీతికి ఆలవాలమైన విషయం అందరికీ తెలిసిందే. అవి కొన్ని కుటుంబాల సొత్తు వంశపారంపర్యంగా మారిపోయిన విషయమూ, అక్కడ విద్యార్థులను సరిగా చూడకపోవు విషయమూ కూడా అందరికీ తెలిసిందే అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు

వరదాసు పెట్టుకున్న విద్యార్థులందరికీ హాస్టలు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు ఇవ్వటమంటే ప్రాంతం లోపల అందరికీ విజ్ఞప్తి చేశారు.

గీత పారిశ్రామికుని హత్య

హుజూర్‌నగర్, మే 4

ఈ నెల 3 వ తేదీ ఉదయం సుమారు 5 గంటల సమయంలో హుజూర్‌నగర్ తాలూకా పాలగూడెం గ్రామంలో అనంతు గుర్యమ్మ అనే ఒక గీత పారిశ్రామికుడు కాళ్ళు ఎక్కుడుకు వెళ్ళుచుండగా అన్నవేట మార్గంలో హత్య చేయబడ్డాడు. గరిదేపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ. స్పెక్టర్, వర్కింగ్ ఎస్.ఐ. స్పెక్టర్ డి. యస్. పి. మొదలగు పోలీసు అధికారులు హత్యాప్రదేశానికి చేరారు. హంతకులు ఎవరోతో వున్నారు. (వి. వి.)

పంచదార పరిశ్రమ జాతీయం సమస్య

ఆహారమంత్రి ఫకృద్దీన్ అలీ వివరణ

మద్రాస్, మే 3

పంచదార పరిశ్రమను పంచుకుంటున్న ఉన్నతాధికారుల కమిటీ నివేదికను పరిశీలించిన పిదప, ప్రభుత్వం పంచదార పరిశ్రమను జాతీయంచేసే విషయమై నిర్ణయం తీసుకోగలదని నేడిక్కడి పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ తెలియచేశారు.

కమిటీ నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందగలదని అన్నారు

కొన్ని రాష్ట్రాల్లో చెరకుకు నిర్ణయించిన కనీస ధరకన్నా ఫ్యాక్టరీలు ఎక్కువ ధర చెల్లిస్తున్నాయని తమకందాయి. ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు సమాధానం చెబుతూ ఈ విషయం ఉత్తరప్రదేశ్‌లో ఒక్క ఫ్యాక్టరీలో మాత్రమే జరిగిందని తెలిపారు. ఉత్తరప్రదేశ్, మరికొన్ని రాష్ట్రాలలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోయి నప్పటికి ఈ సంవత్సరం పంచదార ఉత్పత్తి 38 మిలియన్ టన్నులకు పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు

క్రితం సంవత్సరం 3.1 మిలియన్ టన్నులు మాత్రమేనని, ఏమైనప్పటికి దేశానికి అవసరమైన 4.1 మిలియన్ టన్నుల కన్నా తక్కువగానే ఉత్పత్తి అవుతుందని తెలియచేశారు.

గోధుమ సేకరణ

లక్ష్యంగా పెట్టుకొన్న 80 లక్షలటన్నుల గోధుమ సేకరణ పూర్తి అయిందని, మరికొద్దిగా బకీ ఎంత, నిమ్నం పరిధిని సంతృప్తికరంగా వుందని అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడి తెలియచేశారు.

దారుణ హత్య

రాజమండ్రి, మే 3

ఈనెల రెండవ తేదీ రాత్రి శ్రీ నక్కెళ్ళ రాముపై స్థానిక సారాయిపారిశ్రామికవేత్తలు నరికివేశారు. అతని తండ్రి కూడా గాయపడ్డారు. రాముని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన అనంతరం మరణించాడు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

డేవిస్ కప్ పోటీలలో ఆస్ట్రేలియా ఆధిక్యత

రెండు సింగిల్సులో భారత్ ఓటమి

న్యూఢిల్లీ, మే 4

నేడిక్కడ ప్రారంభమయిన డేవిస్‌కప్ తొలి మండలం ఫైనల్సులో రెండు సింగిల్సులో విజయం సాధించి ఆస్ట్రేలియా దాదాపు విజయానికి చేరువలో వచ్చింది. గత పోటీ విజ్ఞకుండానే అమృతరాజ్ పోరాడుచు ఆస్ట్రేలియా క్రీడాకారుడు టేలర్ ఓటమి పొందాడు.

గత వెంబర్లో విజయ అమృతరాజ్ హాండ్‌కాంగ్‌లో ఆండర్సన్‌ను ఓడించాడు, అయితే యీ రోజు ఆటలో ఒక తప్పువెంట మరో తప్పుచేసి ఓడిపోయాడు.

న్యూకాంబ్‌పై పోటీలో ఆనంద్ అమృతరాజ్ ఆట దక్కుగ్రహారంగా ప్రారంభించినప్పటికి తరువాత దశలో న్యూకాంబ్ దాటికి తట్టుకోలేక పోయాడు.

ప్రకటన

తెనాలి తాలూకా, రావూరుపాడు గ్రామ కాపురస్తులు మాదినేని శ్రీరామమూర్తి తెలియజేయునది ఏమనగా: రావూరుపాడు కాపురస్తులు మాదినేని ఆప్పారావుగారి కుమారుడు పాంబర్తిపాడు 27-3-73 న తెదీన నా పేర వ్రాసిన దస్తావేజు దస్తావేజు దాతలు దస్తావేజు దాతలు ప్రాంతీయిచ్చినారు. సదరు దస్తావేజు దాతలు అస్తి నా స్వాధీనంలో ఉన్నది. సదరు పాంబర్తిపాడు దుర్యోధనుడు చేయగా, దురాలోచనతో తప్పుడు పత్రాలు సృష్టించి ఇచ్చినట్లు తెలియవచ్చినది. సదరు పాంబర్తిపాడు చేయు ఋణములు ఏమియూ నాకు హక్కు ఉన్నట్లుగాని దయాదాయ అస్తిని వైదొలు చేయుట అని యిందుమూలముగా యెల్లరకు తెలియపరుచుచున్నాను.

(సం.) మాదినేని శ్రీరామమూర్తి

రేలంగి గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పన్నులు వసూల

వనరులన్నీ ధనిక వర్గాల హస్తగతం

జూనియర్ ఛాంబర్‌లో కృష్ణాజిల్లా కలెక్టరు ప్రసంగం

విజయవాడ, మే 5

వనరులన్నింటినీ పూర్తి ధనిక వర్గాల హస్తగతం చేసుకుంటున్నాయని నేటి పాయంత్రం యిక్కడి జూనియర్ ఛాంబర్ సమావేశంలో ప్రసంగిస్తూ కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ అన్నారు.

సమాజంలో వెనుకబడిన వర్గాలకు, షెడ్యూల్ కులాలు, జిలాంబారి పురోగమనానికి ఎంతగానో కృషి చేయవలసివున్నదని, గత 25 యేండ్లలో జరిగిన అభివృద్ధి అనివార్యంగా జరగవలసిన అభివృద్ధియే నని అయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాల వాస్తవాలనుబట్టి కులాలు, గ్రామాలు, జూనియర్ ఛాంబర్ వంటి గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వెనుకబడిన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని అయన చెప్పారు.

సమాజంలో అట్టడుగున ఉన్న వారికి పేరణ వదలాలను తమ చొంపు చేయడ మన్నదని చెప్పారు.

అనంతరం తోటి మన్న యువకులు ప్రశ్నలు వేసారు. నేటి హింసీలుగా తయారు కాకుండా చేయడానికి ఛాంబర్ తగిన చర్యలు వహించాలని అయన అన్నారు. (వి.వి.)

విజయవాడ జూనియర్ క్లబ్ ఆధ్వర్యాన ఉన్న ఇంజనీరింగ్ కళాశాలకు అయన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా ప్రసంగించారు.

జూనియర్ ఛాంబర్ పక్షాన నేటి సమావేశాన్ని జూనియర్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు శ్రీ కె. సి. రంగారావు ప్రారంభించారు.

వేదికపైన ఛాంబర్ అధ్యక్షులు శ్రీ ఆర్. డి. షా, కార్యదర్శి శ్రీ ఎ. హెచ్. షాలు ఛాంబర్, జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎ. వినాయక్, యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీ యు. వి. రాంకా, సభ్యులు విభాగానికి చెందిన శ్రీమతి సూర్యకుమారి, శ్రీమతి రాజేశ్వరి వేదికపై ఆసీనులయ్యారు.

పత్రికా గోష్ఠి

జూనియర్ ఛాంబర్ ఉపాధ్యక్షులు శ్రీ రంగారావు నేటి ఉదయం ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధి కల్పనా కార్యక్రమాన్ని, పౌష్టికాహార కార్యక్రమాన్ని, తమ ఛాంబు చేపట్ట నున్నదని చెప్పారు.

అనంతరం తోటి మన్న యువకులు ప్రశ్నలు వేసారు. నేటి హింసీలుగా తయారు కాకుండా చేయడానికి ఛాంబు తగిన చర్యలు వహించాలని అయన అన్నారు. (వి.వి.)



9-5-73 రాత్రి 9 గంటల 30 నిమిషములకు వివిధ భారతి విజయవాడ హైదరాబాదు కేంద్రములనుండి రేడియో అన్నయ్య (శ్రీ న్యాయపతి రాఘవరావు)గారి నిర్వహణలో "తాత మనవడు" చిత్రంపై పిల్లల ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

తెలుగులో కొత్త సోవియట్ పుస్తకాలు

		పేజీలు	రు. పై
1. వ్లదీమిర్ ఇల్యిచ్ లెనిన్ కావ్యం	మయకోవ్‌స్కీ	122	1-25
2. వి. ఐ. లెనిన్ సంక్షిప్త జీవిత చరిత్ర		215	1-20
3. తెలుగు రష్యన్ నిఘంటువు		744	12-10
4. నిత్యజీవితంలో భౌతికశాస్త్రం మొదటి భాగం	యాకోవ్ పెరల్మాన్	232	3-65
5. రెండవ భాగం	"	294	3-70
6. చదువు - జగద్భక్షువు	ఎస్. వవిలోవ్	150	0-90
7. మనకు వినపడని ధ్వనులు	కుద్ర్యావ్‌త్సెవ్	150	0-60
8. మనం చూడని ప్రపంచం	లెవ్‌పొల్కోవ్	208	1-40
9. సోవియట్ విద్యాలయాలు - బోధనసమస్యలు	మకరెంకో	227	3-00
10. తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిక్	100	1-70
11. గతితార్కిక భౌతికవాదం (సంగ్రహ పాఠం)	వి. పొదొపెట్నిక్	139	2-00
12. అర్థశాస్త్ర మూలసూత్రాలు	పి. నికిటిన్	666	4-00
13. మార్క్సిస్టు రాజకీయ ఆర్థికశాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
14. సలం నోట్‌బుక్	ఇ. కజకేవిచ్	183	2-50
15. మిత్రుని హృదయం	"	271	1-80
16. అమ్మ	మక్సిం గోర్కీ	391	3-00
17. దిబుగుండెలు	డ్మిత్రియ్ మెద్వేదెవ్	271	2-00
18. అయిలిత	అలక్సేయ్ టాల్‌స్టాయ్	310	1-75
19. తల్లి భూదేవి	సింగిట్ ఐత్ మాతోవ్	190	0-90
20. గొడ్లకాపరి గాథ	సర్‌చాక్ తోకా	251	0-80
21. కథలు	మక్సీమ్‌గోర్కీ	182	2-40
22. కథలు	మిహయిల్ షోలొహోవ్	199	1-30

పిల్లల పుస్తకాలు

23. మంచితనం - రెండు పిల్లి కూనలు		0-45
24. సూర్యుడు కుట్టిన చొక్కా		0-60
25. వీళ్ళకుపోయిన ఎలుక		0-60
26. కానుక		0-95
27. తిరికలేని లారీలు		0-75
28. కదులుతున్న టోపీ		0-60
29. కరిబొజి - మరుగుజ్జి		0-50
30. చిన్నారి చిరుతలు		0-70
31. చిట్టి జంతువులు		0-45
32. జీవిత రీతులు		0-65

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.
★ ★ ★
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైదరాబాద్.

ADMARK

ఆహార ధాన్యాలను అమ్మించేందుకు ప్రయత్నించిన

కమ్యూనిస్టు కార్యకర్తలపై పోలీసులచేబాష్పవాయువు

మహారాష్ట్రలోని బంద్రా జిల్లాలో

నాగపూర్, మే 4

మహారాష్ట్రలోని బంద్రాజిల్లా గొందియా పట్టణంలో ప్రభుత్వ పైవేటు గోడౌన్లలోని ఆహార ధాన్యాలను చౌకగా అమ్మించేందుకు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రదర్శనగా వెళుతున్న ప్రజలను చెదరగొట్టేందుకు పోలీసులు నిన్న బాష్పవాయువు ప్రయోగించారు.

బాష్పవాయువు ప్రయోగించే ముందు ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు.

ప్రదర్శకులు ఒక ప్రభుత్వ గోడౌన్ వద్దకు రాగానే వారిని పోలీసులు చెదరగొట్టారు.

అయితే తిరిగి ప్రదర్శకులు గ్రూపులు, గ్రూపులుగా వచ్చి పోలీసులపై రాళ్ళు విసిరారని, పరిస్థితి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు గాయపడారని అధికారులు అభిప్రాయపడ్డారు. ఆహారధాన్యాలు పావులోనూ కొన్ని పావులను ప్రదర్శకులు లూటీ చేశారని కూడా అధికారులు అభిప్రాయపడ్డారు.

పట్టణంలో పరిస్థితి అదుపులో వున్నట్లు అధికారులు చెప్పారు.

ప్రదర్శనలను, బందులను నిషేధించి ఎక్కువమంది కలసి ఒకచోట చేరకుండా నిషేధిస్తూ నిర్బంధాజ్ఞలు విధించబడ్డాయి.

ఈ సందర్భంగా ఇంతవరకు 35 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

పట్టణానికి పోలీసు బలగాలను పెద్ద ఎత్తున రాపించారు.

వేతన సంఘం నివేదికపై లోక్‌సభలో చర్చ

శ్రీ బెనర్జీ డిమాండ్

న్యూఢిల్లీ, మే 4

మూడవ వేతన సంఘ నివేదికపై సభలో తర్కజరగాలని కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ యస్. యం. బెనర్జీ ప్రశ్న రూపేణ లోక్‌సభలో డిమాండ్ చేశారు.

వేతనసంఘ నివేదికను అర్థికమంత్రిత్వశాఖకు పంపిన ఒక నిర్ణయం ప్రస్తుతం సరిగా లేనున్నదని శ్రీ బెనర్జీ అన్నారు. నివేదికపై సభలో ఉర్వ జరగకపోతే 48 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, అనేకలక్షల రక్షణసిబ్బందికి న్యాయంచేకూర్చినట్లు కాదని అన్నారు.

నివేదికపై ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవేముందు ప్రతిపక్షాల అభిప్రాయాలను తెలుసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

నివేదికపై తర్కను జరిపే విషయమై అర్థిక మంత్రిని సంప్రతించిన గణపతి పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తోసీ యిచ్చిన విషయాన్ని శ్రీ విశ్వనాథన్ (డి. ఎం. కె) గుర్తుచేశారు.

అర్థికమంత్రితో తర్చింతటానికి మరికొంత సమయం ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రహమాన్‌ఖాన్ సభను కోరారు.

నలుగురు దారి దోపిడి దొంగల అరెస్టు

హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 2

హైదరాబాద్ నగర నేర పరిశోధక పోలీసు అధికారులు నిన్న ఇక్కడి నలుగురు దారి దోపిడి దొంగలను అరెస్టు చేశారు.

వీరిలో పి. యం. పి. తదుపరుకున్న కరీర్ హుసేన్ (ఒక గజిబెడ్ అపీసరు మహమదుడు) ఒక టాక్సీ డ్రైవరును సి. న్నారి వి డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. ఇస్మాయిల్ పూర్వా నేడు ఒక ప్రకటనలో తెలిపారు చేశారు.

వీరు నలుగురు దారి దోపిడీ కొరకు కాపుకాసి ప్రయాణీకులు, దారిని వెళ్ళే ప్రయాణీకులను కత్తితో బెదరించి డబ్బును, వస్తువులను దోచుకుంటారని తెలిపారు.

వీరు ప్రత్యేకంగా రెండవ ఆటసినిమా చూసే స్త్రీలను, దంపతులను కత్తితో బెదరించి బంగారు నగలను, డబ్బును కాజేస్తుంటారు.

ఇటువంటి సంఘటన గత సంవత్సరం అక్టోబరు నెలలో, ఈ సంవత్సరం మార్చి నెలలో జరిగాయి.

వీళ్ళందరూ వర్తకుడు ఒకరుతో తన వందలో రు 11 వేలు, కొంత బంగారం పెట్టుకొని ఎక్కి మోటారుసైకిల్ పై ఇంటికి వెళుతుండటం గమనించి దారి దోపిడి దొంగలు అతనిని బెదరించినా, డబ్బు సంచి ఇవ్వనందున కత్తితో పొడిచి డబ్బు ఎత్తుకొని పారిపోయారు. ఈ సంఘటన మార్చి నెలలో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సంప్రదింపుల కమిటీలో సభ్యులు

న్యూఢిల్లీ, మే 4

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపతి అధికారాలను దఖలుపరచే రాజ్యాంగ క్రింద 40 మంది లోక్‌సభ సభ్యులతో సంప్రదింపుల కమిటీని వెడు లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ప్రకటించారు.

సభ్యుల పేరు: శ్రీయుతులు పి. అంకిరెడ్డి (ప్రజాపార్టీ), ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు, టి. కాకృష్ణమ్మ, రాజగోపాలరావు లోదేలి, పి. దిన్నారావు, మదు దండావతే, మంజోరి గాడ్గిల్, ఎ. కె. గోపాలన్, ఇంద్రజిత్‌గుప్తా యం. యం. హనీఫ్, అన్నారావుశోషి, డి. కామాక్షమ్మ, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, మల్లి భాస్కర్, నాగేశ్వరరావు మేదూరి, జి. ఎస్. మేల్కొటె, టి. ఎస్. మూర్తి, శ్రీమతి కమలంతలా నాయక్, కృష్ణ తండ్రవంశ్, పి. పార్థసారథి, ఎస్. బి. పి. పట్టాభిరామారావు కె. రమణ రామయ్య, పి. పి. జి. రాజు, శ్రీమతి నాగాబాయి డా॥ కె. యల్. రావు, కె. నారాయణరావు, యం. సత్యనారాయణరావు, టి. ఎస్. రెడ్డి, కె. కోదండరామిరెడ్డి యం. రాంగోపాల్ రెడ్డి, పి. బయపరెడ్డి, పి. గంగారెడ్డి, పి. నరసింహారెడ్డి, పి. వి. రెడ్డి, పి. కుశ్వరరెడ్డి, (పజాపార్టీ) బొలాంకి, కె. నూర్బనారాయణ, పి. వెంకట నుర్బయ్య, జి. వెంకటస్వామి, జి. విశ్వనాథన్.

కనీస చారీల రద్దు

వ్యవసాయ వినియోగ విద్యుత్ పై

విజయవాడ, మే 4

చిన్న పరిశ్రమలకు విద్యుత్ వినియోగించుకుంటూ ఎవరి కాలం అధికంగా సరఫరా చేయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు చైర్మన్ కె. వి. శ్రీనివాసరావు నిన్న యీ విషయాన్ని యిక్కడ చెప్పారు.

వ్యవసాయ అవసరాల నిమిత్తం సరఫరా చేసే విద్యుత్‌పై కనీస ధరలను యీ సంవత్సరం రద్దు చేయటం జరుగుతుందని అయన వెల్లడించారు.

కనుక సస్తుతం దృష్ట్యా కనీస ధరలను రద్దు చేయటం జరిగిందన్నారు. కేవలం వినియోగించిన విద్యుత్ ధరలను మాత్రమే వసూలు చేయటం జరగగలదన్నారు.

కాంగ్రెస్‌కు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

నిరంకుశ వైఖరికి స్వస్తి చెప్పాలని ప్రకటన

కలకత్తా, మే 4

కమ్యూనిస్టు పార్టీపై కొనసాగిస్తున్న దుష్ప్రచారానికి కాంగ్రెస్ స్వస్తి చెప్పకపోతే, ప్రగతికీ, ప్రజాతంత్ర సంప్రదాయానికీ కాలు పడబలుకాదని తెలుసుకోవలసి వస్తుందని పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు కార్యవర్గం నిర్మొహమాటంగా తీవ్రంగా హెచ్చరించింది.

హుగ్లీ జిల్లా కమిటీ సెక్రటరీ పదవినుంచి విరమించుకోవలసిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోనిన్ మజుందార్ పైనా, కమ్యూనిస్టుపార్టి పశ్చిమబంగ్లా రాష్ట్ర కార్యదర్శి శ్రీ రేణు చక్రవర్తిపై చేస్తున్న విరాళాలు, విందాపూజ ఖర్చులనుబట్టి అతీగ్రామం తీవ్ర విరసత వ్యక్తంచేసింది.

కాంగ్రెసుపార్టీ అవలంబిస్తున్న అజాతంత్ర విధాన వైఖరి పరిణామం ప్రగతికీ ప్రజాతంత్ర సంప్రదాన వ్యవస్థకు ఇప్పటికే బాగా దెబ్బతిన్నదని హెచ్చరించింది.

కాంగ్రెస్ గానక తన వైఖరికి స్వస్తి చెప్పని పక్షంలో, పంచాన కమిటీలూ, అసెంబ్లీ సమావేశం కమిటీలూ, పంచాయతీ డిప్యూటీ నాయకులు గానూ కాకుండా కొనసాగినందున్న ప్రమాదకరమేమీ వుండదని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు కార్యవర్గం హెచ్చరించింది.

ఉభయపార్టీ అవగాహన కలిగిన "అపోజిషన్ కూటం కొనసాగించుకునే నిమిత్తం ఈ నెల 9, 10 తేదీలలో జరుగు జనరల్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ రే తమను ఆహ్వానించారని రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ విడిగా ఒక విలేకరులతో అన్నారు.

"కార్యవర్గ తీర్మానంలో మా వైఖరిని స్పష్టీకరించాం తప్పులపరిణామాలేవుంటాయో కూడా చూచాం అని అయన అన్నారు.

శ్రీ మోనిన్ మజుందార్ అ పదవినుంచి తప్పించడాన్నిబట్టి, రాజకీయ సంప్రదాయలో రాగద్వేషాలు వ్యవహరించడానికి అవకాశమైన కొన్ని కథల చూచాకు కట్టుకుడి పోయినప్పటికీ కాంగ్రెస్‌కు కానీ, పదవి అన్వేషకులకానీ లేనట్లు స్పష్టంగా తెలుస్తున్నదని శ్రీ బెనర్జీ అన్నారు.

వైద్యవుద్యోగుల వేతనాలు

హైదరాబాద్, మే 4

ఇటీవల జరిగిన యస్. జి. ఓ. ల సమ్మెలో పాల్గొనని ఆంధ్రప్రాంతంలోని మూడవ తరగతి, నాల్గవ తరగతి వైద్య వుద్యోగులందరికి వేతనాలను, పెట్టుబడులను పెంచిగా జిల్లా కలెక్టర్లందరికి ఆదేశాలు జారీచేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ కార్యదర్శి తెలియజేశారని, ఆంధ్రప్రదేశ్ వైద్య వుద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామకందర్ నేడొక పత్రికాప్రకటనలో తెలియజేశారు.

ఆ ఏ. టి. యూ ఏ. ప్రధానకార్యదర్శి డాక్టర్ రాజ్‌కుమార్ గౌడ్ ప్రభుత్వ కార్యదర్శిని కలుసుకొని పరిస్థితి వివరించిన అనంతరం ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ గౌడ్‌కు పై విధంగా తెలియజేశారని పేర్కొన్నారు.

వైద్యవిధాన కార్యదర్శులందరూ జిల్లా కలెక్టర్లను కలుసుకొని ఉద్యోగులకు వేతనాలు చెల్లించడ జరేవిధంగా చూడాలని శ్రీ రామకందర్ ఎత్తికా ప్రకటనలో తెలిపారు.

'సస్పెండ్ పోలీసుల' అరెస్టు

హైదరాబాద్, మే 5

పోలీసులకు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్ళను పార్కులోని ప్రాంతమైన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. వి. రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వడ్డి లింగం ('సస్పెండ్ పోలీసులు') నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

వీరు నలుగురు జారిని ప్రయాణంచేసే వ్యక్తులను పట్టుకొని బెదిరిస్తున్నారు. యిదివరకూ తమ కన్నుగప్పి విశ్వహించుకొంటున్న జారిని, అక్రమ పద్ధతులో పనిచేస్తున్న కార్మికుడు శ్రీ వెంకయ్య (రాజేంద్ర నిజామాబాద్) ని పట్టుకొని బెదిరించి అతని అడ్రసు తెలుసుకొని ఒక ఇంటిలో దాడిచేశారు.

శ్రీ వెంకయ్య ఇచ్చిన అడ్రస్ ప్రకారం శ్రీమతి వెంకయ్యవద్దకు వెళ్ళి అసభ్య ప్రవర్తనం చేసినందుకుగా అరెస్టుచేసి, పోలీస్ స్టేషన్‌లో పెట్టామని ఒక వంద రూపాయలు ఇస్తే వదిలేస్తామని తెలియచేశారు. శ్రీమతి వెంకయ్య తన వద్దనున్న రు 40 లు జారికి వెల్లించి తన భర్తను వెంటనే వదిలి వేయాల్సిందిగా ప్రాధేయపడింది. కాని ఈ సదరు పోలీసులు వెళ్ళిపోకుండా మిగతా రు. 50 లు తెచ్చి యివ్వకపోతే బలవంతం చేస్తుండగా శ్రీమతి వెంకయ్యకు కాపు దరించిన డెస్క్‌పై అమర్చివున్న పిస్తోలు తెచ్చి ఇస్తానని చెప్పి తక్కువ సనత్‌నగర్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి రిపోర్టు చేసింది.

వెంటనే పోలీసు ఇన్‌స్పెక్టర్లు సబ్ ఇన్‌స్పెక్టర్ అక్కడికి వెళ్ళి సదరు పోలీసులైన ఎన్. వి. రావూ, శి. పోచయ్య, మైసయ్య, వారిని సస్పెండ్ అరెస్టు చేశారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణలో విపరీత జాప్యం

హైదరాబాద్, మే 3

విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ కంపెనీ పనిచేస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పటికీ సకాలం తీసుకోనందుకు మాజీ మంత్రి శ్రీ కాసం శ్రీరామమూర్తి విశాఖపట్నం జిల్లా కాపునాడుకుడు కొందరు ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఫ్యాక్టరీ రు. 700 కోట్ల వ్యయంతో 1978 సంవత్సరాంతంలో పూర్తి చేయాలన్న అంతరాత్మ కేంద్ర ప్రభుత్వం ఈ అర్థిక సంవత్సరంలో కేటాయించిన ఒక కోటి రూపాయలు ఎమ్మాత్రం సరిపోవని అయన తెలిపారు.

ఉక్కు ఉత్పత్తికి కీలక సంవత్సరమైన ప్రణాళికలో 2100 కోట్ల రూపాయలు కేటాయించి నప్పటికీ విశాఖ ఉక్కు కర్మాగారాలను విస్తృత పరచడానికిగాను రు. 1800 కోట్లు, సేలం ఉక్కు కర్మాగారానికి రు. 200 కోట్లు అవసరమైనందున ఇక విశాఖ ఉక్కు కర్మాగారం సంగతి ఎలాగని ఆందోళన చెందుతున్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరికి అవసరమైన నీరు గోదావరినుండి తీసుకోవాల్సి వుండగా ఉక్కు ఫ్యాక్టరీ పనులు ప్రారంభించి పందుపరచ ఈ పథకానికి వ్యవస్థచేసే అవకాశం వున్నట్లు, కేంద్ర అర్థికశాఖ దీనిని పాకుగా చెప్పుకొని డబ్బు మంజూరుకు వస్తే చేసే అవకాశం వుందని శ్రీ కాసం శ్రీరామమూర్తి తెలియజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం

యస్. యస్. పి. జాతీయ సదస్సు విజ్ఞప్తి

భరూచ్, మే 3

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక, నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిందిగానూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలద్రోయవలసిందిగానూ గత 5 రోజులుగా యిక్కడి జరిగిన అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ సదస్సు ప్రజలను కోరింది.

సోషలిస్టుపార్టీలో చీలిక తలెత్తాక ఎన్నడిన ఈ పార్టీ, ఈ సంవత్సరాన్ని విరసవసంవత్సరంగా పాటించాలని నిర్ణయించింది.

ఈ సంవత్సరం పార్టీ నూతన కార్యదర్శి పథకాన్ని, విధానాన్ని, కార్యక్రమాన్ని సదస్సు రూపొందించింది.

కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న పాలన దారిద్ర్యం, అసమానత, ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తొలగించేందుకు కృషి చేయాలని సదస్సు నిర్ణయించింది.

దేశం అంతర్గత పరిస్థితి ఉద్రిక్తంగా వుంటుంది. ఇందుకు కాంగ్రెసే ప్రధాన కారణం అని సదస్సు ఒక తీర్మానంలో పేర్కొంది.

రాజకీయ పరిస్థితిపై అభిప్రాయపడుతూ సదస్సు ఆహార ధాన్యాలు, నీరు, విద్యుత్ కొరత వల్ల నిరుద్యోగం పెరుగుతుందనీ, ధరలు పెరుగుతాయనీ, ఉద్యోగార్థి, యువకులలో ఆశాంతి, న్యాయస్థానాలకు కింద పరచడం వల్ల సదస్సు ఆందోళనను వ్యక్తం చేసింది. వీటన్నిటికి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు విధానాలే కారణమని తీర్మానంలో పేర్కొంది.

నిజామాబాద్ జిల్లాలో కరువుపనులకు రు 157 లక్షల ఖర్చు

— జిల్లా కలెక్టర్ వెల్లడి

హైదరాబాద్, మే 2

నిజామాబాద్ జిల్లాలో దాదాపు వేయి కరువుపనులు ఉపాధికల్పనకై చేపట్టినట్లు, ఇందుకుగాను ఈ కార్యక్రమానికి రు. 157 లక్షలు వ్యయపరచినట్లుగా జిల్లాకలెక్టర్ ఇటీవల జరిగిన జిల్లాసమీక్ష సమావేశంలో వెల్లడించాడు.

వందయోగీలు తమకున్న పనులను వినియోగించుకొని, ప్రస్తుతమున్న దాపు లను తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపాడు.

జిల్లాలో ప్రస్తుతం మూడు రిగులు పని చేస్తున్నాయనీ, మరికొన్ని రిగులు కొరకు ప్రతిపాదనలు అర్థించడం జరిగిందనీ అయన తెలిపాడు.

వాకా అప్పలస్వామి పిటిషన్ త్రోసివేత

రాజమండ్రి మున్సిఫ్‌చే

రాజమండ్రి, మే 5

ప్రస్తుతం ఉన్న కౌన్సిలర్లలోనే రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్‌ను కొనసాగించవలసిందిగా కోరుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువుపై ఇంజంక్షన్ ఉత్తరువు జారీ చేయవలసిందిగా వాకా అప్పలస్వామి, తదితరులు మున్సిఫ్ 21 న పిటిషనుపై పిటిషన్‌ను ఆదీ మున్సిఫ్ జిల్లా మున్సిఫ్ శ్రీ నరసింహారావు ఇటీవల కొట్టి వేశారు.

రాజమండ్రి మునిసిపాలిటీకి కొత్త చైర్మన్‌ను ఎన్నుకోవాలికి తేదీ నిర్ణయించవలసిందిగా ప్రభుత్వ ఉత్తరువు కమిషనర్‌కు ఇచ్చిన తేదీని ఈ నెలగా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని కూడా ప్రభుత్వ ఉత్తరువు తెలిపింది.

దాదాపు 5 మాసాల క్రితం పదవీ అంతరాయం కారణంగా రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ కు చెందిన 8 మంది సభ్యులు తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

పోతే మిగిలిన ఆరుగురు కౌన్సిలర్లు సమైక్యవాదులు

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం

యస్. యస్. పి. జాతీయ సదస్సు విజ్ఞప్తి

భరూచ్, మే 3

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక, నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిందిగానూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలద్రోయవలసిందిగానూ గత 5 రోజులుగా యిక్కడి జరిగిన అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ సదస్సు ప్రజలను కోరింది.

సోషలిస్టుపార్టీలో చీలిక తలెత్తాక ఎన్నడిన ఈ పార్టీ, ఈ సంవత్సరాన్ని విరసవసంవత్సరంగా పాటించాలని నిర్ణయించింది.

ఈ సంవత్సరం పార్టీ నూతన కార్యదర్శి పథకాన్ని, విధానాన్ని, కార్యక్రమాన్ని సదస్సు రూపొందించింది.

కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న పాలన దారిద్ర్యం, అసమానత, ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తొలగించేందుకు కృషి చేయాలని సదస్సు నిర్ణయించింది.

దేశం అంతర్గత పరిస్థితి ఉద్రిక్తంగా వుంటుంది. ఇందుకు కాంగ్రెసే ప్రధాన కారణం అని సదస్సు ఒక తీర్మానంలో పేర్కొంది.

రాజకీయ పరిస్థితిపై అభిప్రాయపడుతూ సదస్సు ఆహార ధాన్యాలు, నీరు, విద్యుత్ కొరత వల్ల నిరుద్యోగం పెరుగుతుందనీ, ధరలు పెరుగుతాయనీ, ఉద్యోగార్థి, యువకులలో ఆశాంతి, న్యాయస్థానాలకు కింద పరచడం వల్ల సదస్సు ఆందోళనను వ్యక్తం చేసింది. వీటన్నిటికి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు విధానాలే కారణమని తీర్మానంలో పేర్కొంది.









నిజామాబాద్ జిల్లాలో కరువుపనులకు రు 157 లక్షల ఖర్చు

— జిల్లా కలెక్టర్ వెల్లడి

హైదరాబాద్, మే 2

నిజామాబాద్ జిల్లాలో దాదాపు వేయి కరువుపనులు ఉపాధికల్పనకై చేపట్టినట్లు, ఇందుకుగాను ఈ కార్యక్రమానికి రు. 157 లక్షలు వ్యయపరచినట్లుగా జిల్లాకలెక్టర